


# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   గురువారం 15-02-2024   సంపుటి : 06   సంచిక : 158   పేజీలు : 8   వెల : రూ 3-00

# రాజ్యసభకు ముగ్గురు వైసీపీ అభ్యర్థుల నామినేషన్..



## ఒకరికి ఏకంగా రూ.475 కోట్ల ఆస్తులు!

ఆంధ్రప్రదేశ్‌లో మూడు స్థానాలు ఖాళీ అయితే.. మూడింటికి వైసీపీ తరపున అభ్యర్థులు నామినేషన్ వేశారు. వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు, మేడా రఘునాథ్‌రెడ్డి ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేశారు. ఇక టీడీపీ నుంచి ఎవరూ పోటీలో నిల్చోకపోవడంతో ఈ ముగ్గురి ఎన్నిక ఇక లాంఛనమే. రాజ్యసభ రేసులో నిలబడే ఒక్కో అభ్యర్థికి 44 ఓట్లు కావాలి. కానీ టీడీపీకి అంత బలం లేదు. అందుకే రాజ్యసభ బరిలో అభ్యర్థిని నిలిపేందుకు టీడీపీ ఆసక్తి చూపడం లేదు. గతంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబు మంత్రదండం పనిచేసి.. టీడీపీ అనూహ్య విజయం సాధించింది. కానీ.. ఇప్పుడు పరిస్థితి అంత అనుకూలంగా లేదని, 24 మంది క్రాస్ ఓటింగ్ చేసే ఛాన్స్ లేదని పార్టీ భావిస్తోంది. అందుకే.. ఈసారికి రాజ్యసభ ఎన్నికల వైపు చూడనే వద్దని భావిస్తున్నారు టీడీపీ అధినేత. సో.. మూడు పెద్ద కుర్చీలు వైసీపీ ఖాతాలోకే వెళ్లనున్నాయి. అయితే వైసీపీ తరుఫున ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల సందర్భంగా ఎన్నికల సంఘానికి సమర్పించిన వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డిల జీవిత విశేషాలు ఆస్తుల వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి. వీరిలో ఇద్దరికి భారీగా ఆస్తులు ఉండగా.. ఒకరికి మాత్రం భారీగా ఆస్తులు లేవు. ఈ ముగ్గురు నామినేషన్‌తోపాటు, ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లలో వారు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

రాజ్యసభకు వెళ్లే ముగ్గురు అభ్యర్థుల ప్రొఫైల్స్ ఓసారి చూద్దాం..


వైవీ సుబ్బారెడ్డి.: వైయస్ రాజశేఖర్‌రెడ్డికి తోడల్లుడు. సొంతూరు ప్రకాశం జిల్లా మేదరమెట్ల. వైయస్ జగన్‌కు కుడి భుజంగా పేరుంది. 2014లో ఒంగోలు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. రెండు సార్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో పార్టీ వ్యవహారాలను చక్కబెడుతున్న వైవీ సుబ్బారెడ్డిని పెద్దల సభకు ఎంపిక చేసింది వైసీపీ హైకమాండ్.

వైవీ సుబ్బారెడ్డి, ఆయన సతీమణి కలిపి స్థిర, చరాస్తులు మొత్తం రూ. 118 కోట్లు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వైవీ సుబ్బారెడ్డి పేరుతో రూ. 33.39 కోట్లు, ఆయన భార్య పేరిట రూ. 3.67 కోట్లు చరాస్తులు ఉన్నాయి. ఇక వాహనా విషయానికి వస్తే బీవైడీ కారు విలువ రూ. 24 లక్షలు, బీవైడీ ఏటీటీ రూ. 35.81 లక్షలు, లెక్సస్ కారు రూ. 1.07 కోట్లు, ఇన్నోవా క్రిస్టా, హోండా మొబిలో, డస్టర్ కార్లున్నాయి. స్థిరాస్తి విషయానికి వస్తే.. వైవీతో పాటు ఆయన భార్య పేరుతో రూ. 81.11 కోట్ల విలువైన స్థిరాస్తులున్నాయి. జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే-ఎంపీ కాలనీలో 500 చదరపు గజాల్లో 4,500 చదరపు అడుగుల ఇల్లు ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం దీని మార్కెట్ విలువ రూ. 3.40 కోట్లుగా చూపించారు. వైవీ దగ్గర రూ. 48.28 లక్షలు.. ఆయన భార్య వద్ద రూ. 1.95 కోట్ల విలువైన బంగారు ఆభరణాలున్నాయి. వైవీకి అప్పులు రూ. 29.9 కోట్లు ఉన్నట్లు వెల్లడించారు. వైవీ సుబ్బారెడ్డిపై ఈడీ, సీబీఐ కేసులున్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద 2011లో ఈడీ పెట్టిన కేసు, 2011లో ఐపీసీ 120-బి, అవినీతి నిరోధక చట్టం సెక్షన్-9 కింద సీబీఐ నమోదు చేసిన మరో కేసు ఉంది. 2014లో ప్రకాశం జిల్లా పొదిలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మొత్తంగా సుబ్బారెడ్డిపై 3 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

గొల్ల బాబూరావు..గ్రూప్-1 స్థాయి అధికారి. ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో డిగ్రీ, జబల్‌పూర్‌లో ఎంఏ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 2009లో కాంగ్రెస్‌లో చేరారు. 2011లో జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. పాయకరావుపేట ఎమ్మెల్యేగా మూడోసారి గెలిచిన గొల్ల బాబూరావును తొలిసారిగా రాజ్యసభ అభ్యర్థిగా ఖరారు చేసింది వైసీపీ. బాబూరావు కు మొత్తం చరాస్తి విలువ రూ. 4.19 కోట్లు. స్థిరాస్తి విలువ రూ. 5.75 కోట్లుగా అఫిడవిట్ ద్వారా వెల్లడించారు. ఏలూరు జిల్లా దెందులూరు మండలం దోసపాడులో రెండు వేర్వేరు సర్వే నెంబర్లలో కలిపి 1.94 ఎకరాల భూమి. గవరవరంలో 209 చదరపు గజాల ఖాళీ స్థలం, తంగెళ్లమూడిలో 1114 చ.గ. స్థలాలు ఉన్నట్లు వెల్లడించారు. విశాఖపట్నంలో 2,180 ఎస్ఎఫ్‌టీ ఇల్లు, అమలాపురం పరిధిలోని కమనగరువు గ్రామంలో 1,900 చదరపు అడుగుల ఇల్లు, కొవ్వలి గ్రామంలో 1,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరో ఇల్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇక వాహనాల విషయానికి వస్తే.. రెండు కార్లు, ప్రత్యేకించి ఆయన పేరు మీద హోండా స్కూటర్ మాత్రమే ఉన్నట్లు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

**మేడా రఘునాథ్‌రెడ్డి** రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సోదరుడైన మేడా రఘునాథరెడ్డి. ఆయన పదో తరగతి తర్వాత ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో చేరి, మధ్యలోనే ఆపేశారు. వ్యాపారంలో దిట్ట అయినప్పటికీరాజకీయాలకు పూర్తిగా కొత్త రఘునాథ్ రెడ్డి. సీఎం వైఎస్ జగన్‌కు అత్యంత సన్నిహితుడు. గతంలో జగన్ ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు రాజ్యసభ ఛాన్స్ దక్కించుకుంటున్నారు. రఘునాథరెడ్డి, ఆయన ఇద్దరు కుమారులతో కలిపి రూ. 475 కోట్ల స్థిర, చరాస్తులున్నట్లు వెల్లడించారు. ఇందులో ఆయన ఒక్కడి పేరిటే రూ. 385 కోట్లు. ఆయన కుమారుల పేరిట రూ. 82 కోట్ల అప్పులున్నాయి. రఘునాథరెడ్డి పేరిట ఒక్క కారు కూడా లేకపోవడం విశేషం. రఘునాథరెడ్డి పేరుతో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చేగూరు, షాబాద్‌లో, కడప జిల్లాలో మొత్తం 34 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల ఇళ్లస్థలాలున్నట్లు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పలు కాంట్రాక్టులు చేస్తున్నారు రఘునాథరెడ్డి. బెంగళూరు, హైదరాబాద్‌తోపాటు కడపలో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేస్తున్నారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులూ పెండింగ్‌లో లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. మొత్తంగా చూసుకుంటే.. ఇటు తెలంగాణలో.. అటు ఏపీలో రాజ్యసభకు పోటీ లేకుండానే ఎన్నికయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# గరుడ వాహనం పై విహరించిన శ్రీవారు





స్థానిక సంకల్ బాగ్ హరిహర క్షేత్రం లో 5 వరోజు శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఉదయం సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం తో మొదలు అయ్యాయి. ఈ రోజు వసంత పంచమి ని పురస్కరించుకొని ప్రత్యేకం గా సరస్వతి హోమం, మరియు సరస్వతి దేవి విగ్రహం కు విశేష అర్చన పూజలు చేయడం జరిగింది. చిన్న పిల్లలకు ఉచిత అక్షరాభ్యాసములు, విద్యార్థులకు సరస్వతి దేవి కంకణాలు, పలకలు, బలపం, నోట్ పుస్తకాలు, పెన్నులు ఉచిత వితరణ చేయడం జరిగింది. అనంతరం 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. సాయంత్రం టీటీడీ ప్రచార పరిషద్ వారితో సంగీత విభవారి భక్తులను ఆకట్టుకొన్నది. తదనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి గరుడ వాహనం పై బొఖీ పేట పుర వీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తుల కొలహలం మధ్యలో నృత్యం కోలాటాలు ఊరిగింపు ప్రత్యేక శోభ ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్ర శేఖర శర్మ, కార్యదర్శి హెచ్ ఎవ రాజశేఖర్ రావు, గౌరవ సలహాదారులు హెచ్ కె మనోహర రావు, సభ్యులు ఎణ ప్రభాకర్, శివరాం ప్రసాద్, రామ మనోహర్, సోమనాథమూర్తి ఉమేష్, వాయుసేన సేవాదళ్ మరియు మహిళా సేవాదళ్ తదితరులు పాల్గొన్నారు



# ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు

## జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 14-ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలను జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు కొనియాడారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14వ తేదీన ఒక దళిత కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత పదవులు అలంకరించి దేశానికి ఎనలేని సేవ అందించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందించడంతో పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందారన్నారు. సమాజానికి, వెనుకబడిన వర్గాలకు ఎంతో సేవ చేశారని, ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలన్నారు. అంతకుముందు దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్ దామోదరం సంజీవయ్య గారి జీవిత చరిత్ర, దేశానికి అందించిన సేవలను విపులీకరించారు. దళిత నాయకులు జాన్సన్, మహేశ్వరి, గుర్రపు లక్ష్మి తదితరులు దామోదరం సంజీవయ్య సేవలను కొనియాడుతూ అంబేద్కర్ విగ్రహస్థాపనకు స్థలాన్ని కేటాయించాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సి. సలోమి, దిలీప్ రాజు, శ్రీనివాసులు, జీవన్ రాజు, దళిత నాయకులు కృష్ణ రామచంద్ర బాలనాగన్న లక్ష్మణ్ బాలకృష్ణ రాజ్ కుమార్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి భూసేకరణ పరిహార చెల్లింపుకు చర్యలు తీసుకోండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 14-జాతీయ రహదారులు 340సి, 340బి, 167కె లకు సంబంధించి భూసేకరణ జరిగి అవార్డు ఎంక్వయిరీ పూర్తయిన వాటికి పరిహార చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్ లో జాతీయ రహదారుల భూసేకరణ, పరిహార చెల్లింపు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 340సి (కర్నూలు నుండి దోర్నాల వరకు) జూపాడు బంగ్లా, పాములపాడు, నందికొట్కూరు, ఆత్మకూరు మండలాల మీదుగా వెళ్లే 220.6819 హెక్టార్ల భూసేకరణ పూర్తయి.... సంబంధిత రైతులకు పరిహారం చెల్లించామని పెండింగ్లో ఉన్న పరిహార చెల్లింపుకు సంబంధించి విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి 167 కె (నంద్యాల నుండి జమ్మలమడుగు వరకు) నంద్యాల, గోస్పాడు, దొర్నిపాడు, కోయిలకుంట్ల, ఉయ్యాలవాడ, సంజామల మండలాల మీదుగా వెళ్లే రహదారికి సంబంధించి 187.9493 హెక్టార్ల భూములకు అవార్డు ఎంక్వయిరీ పూర్తిఅయిందని... ఇంకా రావలసిన రిపోర్టులు త్వరితగతంగా తెప్పించుకోని అవార్డులు పాస్ చేయవలసిందిగా నేషనల్ హైవే కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే (కల్వకుర్తి నుండి నంద్యాల వరకు)కొత్తపల్లె, ఆత్మకూరు, వెలుగోడు, బండి ఆత్మకూరు మరియు నంద్యాల మండలాల మీదుగా వెళ్లే 251.03 హెక్టార్ల భూసేకరణ పూర్తయి పెండింగ్ లో ఉన్న పరిహారానికి సంబంధించి విచారణ త్వరితగతంగా పూర్తిచేయాలని కార్య నిర్వహణాధికారిని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 340ః (సోమయాజులపల్లె నుండి డోన్ వరకు) బేతంచెర్ల మరియు డోన్ మండలాల మీదుగా వెళ్లే 54.08 హెక్టార్ల భూసేకరణ పూర్తయి పెండింగ్ లో ఉన్న పరిహారానికి సంబంధించి విచారణ త్వరితగతంగా పూర్తిచేయాలని కార్య నిర్వహణాధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఏపీఆర్డీసీ కార్యనిర్వహణాధికారి శంకర్ రెడ్డి, ఆర్అండ్బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ అధికారి సుబోధ్, నేషనల్ హైవే కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

గురువారం 15-02-2024

## జమిలీ ఎన్నికలు సాధ్యమేనా

ఒకే దేశం – ఒకే ఎన్నిక' అంశం మళ్ళీ వార్తల్లోకి వచ్చింది. కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగాల్సి వుంది. ఈ లోపు నిర్ణయం వెలువడి ఎన్నికలు జమిలిగా జరగడం సాధ్యం కాని పని. దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలకు,లోక్ సభకు ఏక కాలంలో ఎన్నికలు జరపాలనే నినాదాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పదే పదే వినిపిస్తూనే వున్నారు. మొదటి నుంచీ జమిలి ఎన్నికల నిర్వహణపై ఆయన పట్టుదలగానే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే, ఈ అంశంపై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతిరామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో గత సంవత్సరం సెప్టెంబర్ లో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటుచేసింది. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసే దిశగా కమిటీ పనిచేయడం కూడా ప్రారంభించింది. ప్రజల నుంచి సూచనలు, సలహాలను ఆహ్వానించింది. స్పందన కూడా విశేషంగా వచ్చింది. ఇప్పటివరకూ సుమారు 5వేలకు పైగా ఈ – మెయిల్స్ వచ్చినట్లు సమాచారం. ఇప్పటి వరకూ రెండు సార్లు సమావేశాలు జరిగాయి. కేంద్రం ఇటీవలే 6 జాతీయ పార్టీలు, 33 ప్రాంతీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలకు సంబంధించి న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. మరి కొన్ని నెలల వ్యవధిలోనే సాధారణ ఎన్నికలు జరగాల్సిన నేపథ్యంలో,ప్రతిపక్ష పార్టీల వ్యాఖ్యల వేడి పెరుగుతోంది. ముఖ్యంగా తృణమూల్ పార్టీ అధినేత్రి,పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జమిలి ఎన్నికలకు ససేమిరా అంటున్నారు. అదే విషయాన్ని స్పష్టం చేస్తూ రామ్ నాథ్ కోవింద్ కమిటీకి ఉత్తరం కూడా రాశారు. ప్రజాస్వామ్యం ముసుగులో నియంతృత్వాన్ని అనుమతించే వ్యవస్థగా మారుతుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికలకు తాము దూరంగానే ఉంటామని స్పష్టం చేశారు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కారణాలతో తమ ఇదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయలేకపోవచ్చని గత చరిత్రను గుర్తుచేస్తున్నారు. అనేకసార్లు లోక్ సభ రద్దయిందని, భవిష్యత్తులో కూడా అటువంటి పరిస్థితులు తలెత్తుతాయనే భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఓటర్ల ఎన్నికల విశ్వాసాన్ని ఉల్లంఘించడం న్యాయమా? అని ఆమె ప్రశ్నిస్తున్నారు. తృణమూల్ పాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీలకు అనేక భయాలు ఉన్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కు ఎన్నో అనుమానాలు ఉన్నాయి. 'జమిలి' అంటే రాష్ట్రాలపై దాడి చేయడమేనని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శనా బాణాలు సంధిస్తున్నారు. ఈ ఎన్నికల వల్ల సామాన్యులకు ఒరిగేదేంటని కేజ్రీవాల్ ప్రశ్నిస్తున్నారు. 2024లో జమిలి ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమని లా కమిషన్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 2029 నుంచి లోక్ సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేలా లా కమిషన్ ఓ ఫార్ములా రూపొందిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లా కమిషన్ ఇంకా తుది నివేదికను తయారుచేయాల్సివుంది. పంచాయతీల నుంచి పార్లమెంట్ దాకా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్నది బిజెపి ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ముఖ్యంగా,దీనివల్ల డబ్బు ఆదా అవుతుందని,ఆ ధనాన్ని అభివృద్ధి పనుల కోసం కేటాయించవచ్చని మోదీ సర్కార్ వాదిస్తోంది. ఈ చర్చ ఈనాటిది కాదు. 2019లో రెండవసారి అధికారంలోకి వచ్చిన వెనువెంటనే అన్ని పార్టీలను ఆహ్వానించి దీనిపై చర్చ కూడా జరిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం నలభై రాజకీయ పార్టీలను ఈ సమాలోచనకు ఆహ్వానించారు. 21పార్టీలు మాత్రమే హాజరయ్యాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ పార్టీలు అప్పట్లో జమిలి ఎన్నికలకు జై కొట్టాయి. వచ్చిన మిగిలిన పార్టీలు విభిన్న స్వరాలను వినిపించాయి. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగానే ఉంది. లోక్ సభకు,శాసనసభలకు సమాంతరంగా ఏకకాలంలో జరపడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి, ప్రధానంగా ఖర్చు కలిసివస్తుందన్నది వాస్తవమే. వివిధ ఎన్నికల కోడ్ పేరుతో జరగాల్సిన కార్యక్రమాలు జరగకుండా పనులు ఆగిపోవడం, సమయం వృధా అవ్వడం మొదలైన వాటికి అడ్డుగోడ పడుతుంది. తద్వారా పనిరోజులు పెరుగుతాయి. ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. కనీసం రెండు,మూడు రాష్ట్రాలలో ఎన్నికలు తప్పనిసరిగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోడానికి వెనుకాడే పరిస్థితి వస్తుంది. అన్ని చోట్ల సమాంతర ఎన్నికల విధానం అందుబాటులో ఉంటే,కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి మరింతగా పరిపాలనపై దృష్టి సారించే వెసులుబాటు ఉంటుంది. ఐదేళ్లకొకసారి అన్ని వ్యవస్థలకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల రాజకీయ సుస్థిరత నెలకొనే అవకాశం ఉంది. బిజెపి ప్రతిపాదిస్తున్న జమిలి ఎన్నికలపై కొందరు అనేక అనుమానాలు, సందేహాలు,అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదన వల్ల ఎటుచూసినా,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికే ఎక్కువ మేలుజరుగుతుందనీ,అందుకే, దీనిపై బలంగా ప్రచారం చేస్తోందనే భావంలో ప్రతిపక్షాలు ఉన్నాయి. కేంద్రంలో అధికారంలో ఉండే పార్టీకి సంపూర్ణమైన బలం లేకపోతే, వివిధ ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి సంకీర్ణ ప్రభుత్వం నడపాల్సిన పరిస్థితి వస్తుందనీ, దీని వల్ల కేంద్రంలో పాలనకు అవరోధాలు ఏర్పడతాయనే అనుమానాలు బిజెపికి ఉన్నాయి. జమిలి ఎన్నికలు జరిగితే, ఐదేళ్లపాటు యథేచ్ఛగా ఉన్నాయనే భయాలు కొందరిలో లేకపోలేదు. ఈ భయాలన్నీ ప్రధాన జాతీయ పార్టీ కాంగ్రెస్ కు, ఆ పార్టీని అనుసరిస్తున్న కొన్ని పార్టీలకు ఉన్నాయి.

# యువత వైయస్సార్ పార్టీకి వెన్నెముక :ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి



–విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 14–వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అలాగే నంద్యాల నియోజకవర్గంలో శిల్ప సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు యువత ఆకర్షితులు కావడం ఈ సేవా కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం ఉండాలన్న సదాశయంతో వైఎస్ఆర్ పార్టీలోకి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 10 వార్డు లో 150 మంది యువకులు కౌన్సిలర్ మజీద్ వైసీపీ నాయకులు ఆర్ల వెంకటస్వామి, ఘట్టాల్ నగర్ కాద్రి, ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి ప్రేమతో సాదరంగా ఆహ్వానం పలికారు. యువత వైయస్సార్ పార్టీకి వెన్నెముకలాంటివారని రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సిద్ధం కావాలి.. ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగనన్న చేస్తున్న సుపరిపాలన అభివృద్ధి సంక్షేమం అలాగే నంద్యాల నియోజకవర్గంలో శిల్పా సేవా సమితి ద్వారా చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులు కావడం, ప్రత్యేకంగా యువత పార్టీలోకి రావడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువతలో చైతన్యం రావడం సంతోషంగా ఉందని, పార్టీకి వెన్నెముకలా యువత పనిచేయాలని కోరారు. సత్సంకల్పంతో యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుండి వైయస్సార్ పార్టీ, శిల్పా కుటుంబంలో వీరంతా సభ్యులని, ఒక కుటుంబంగా కలసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జగనన్న పై శిల్పా కుటుంబం పై నమ్మకంతో వచ్చిన ప్రతి యువతను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. రాను ఎన్నికల్లో యువత యొక్క సత్తా ఏంటో చూపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాఫర్, ఇలియాస్ ,ఫైరోజ్ ,సలీం, అఫ్రోజ్, మన్సూర్, ఫరూక్, కరిముల్లా, జమాల్, మా భాష, అక్బర్, జాఫర్, కాజా, ఇర్ఫాన్, సైఫుల్ల, భాష ,అభిబ్ ,ఇమ్రాన్, మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు.

# అమరవీరులకు అశ్రునివాళి



ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల యజమాన్యం విద్యార్థులు.

ఆళ్ళగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 14 విభారె న్యూస్ :– 2019 వ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన సాయంత్రము నాలుగు గంటల సమయంలో జమ్మూ కాశ్మీర్లోని పుల్వామా జిల్లాలో అవంతిపురం వద్ద భద్రత దళాలపై ఉగ్ర దాడిలో అసువులు బాసిన మన అమరవీర జవానులకు సెల్యూట్ చేస్తూ అశ్రునివాళి అర్పించారు. బుధవారం అపుస్మ ఆళ్లగడ్డ ఆధ్వర్యంలో అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో రుద్రవరంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్ కరస్పాండెంట్ జబ్బర్ , హెడ్మాస్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ ఉపాధ్యాయులు హుసేని భాగ్యశ్రీ కైరునిసా బేగం మహాలక్ష్మి తో కలిసి ర్యాలీగా చైతన్య స్కూల్ నుండి అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలి సెంటర్ వరకు వెళ్లి మానవహారం ఏర్పాటు చేసి జై జవాన్ జోహార్ జవాన్ భారత్ మాతాకీ జై వందేమాతరం జై భారత్ అంటూ 40 మంది అమరవీర జవానుల పేర్లను స్మరిస్తూ అమర్ రహే అంటూ నినాదాలతో దేశభక్తితో సెల్యూట్ చేసి ఘనమైన నివాళి అర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతూ నేడు బ్లాక్ డే అని ఇది ప్రేమికుల రోజు కాదు దేశభక్తుల రోజు అని పుల్వామా దాడిలో ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిలో మరణించిన అమర వీర జవానులు త్యాగాలను భారతీయుల గుండెల్లో చిరస్మణీయంగా నిలిచి ఉంటాయని వారు నిజమైన దేశభక్తులని కొనియాడుతూ ఎండనక వాననక చలి అనక మంచు కొండల్లో మన దేశ రక్షణ కోసం కాపులకాస్తున్న సైనికులు నిజమైన హీరోలన భారతమాత రుణం తీర్చుకునే స్ఫూర్తిదాతలని విద్యార్థులు కూడా భారతమాత రం తీర్చుకునే తీర్చుకునేందుకు సైనికులుగా భారత ఆర్మీలో రాణించాలని నేటి యువత సైనికులుగా ఆళ్లగడ్డ నియోజకవర్గం పేరు తీసుకురావాలని కోరారు.

# రవాణా సమ్మెను జయప్రదం చేయండి..

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– ఫిబ్రవరి 14 ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త రవాణా సమ్మెను జయప్రదం చేయాలని మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు ఏ.వి.భాస్కర్ రెడ్డి,టి.శివరాం డోన్ ఆటో నగర్ మెకానికల్ & ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ వారికి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం వారి కార్యాలయంలో నాయకులకు సమ్మె కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న భారత న్యాయ సంహిత 2023 హిట్ అండ్ రన్ చట్టంలోని సెక్షన్ 106/1&2 ప్రకారం ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్ కు పదేళ్ల జైలు శిక్ష,10 లక్షల జరిమానా విధింపు చట్టం డ్రైవర్ల మేడకు గురితాడు లాంటిది అన్నారు. అనుకోకుండా జరిగే ప్రమాదాలకు అనేక రకాల కారణాలు ఉంటాయని వాటికి డ్రైవర్లను బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. దేశానికి వెన్నెముక లాంటి రవాణా రంగంలో ప్రజా రవాణా,సరుకు రవాణా చేసే ఆటోలు మొదలు కొని భారీ వాహనాల డ్రైవర్లు దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్టు అత్యంత ప్రమాదకరమైన వృత్తిని జీవనాధారంగా చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఈ చట్టం అమల్లోకి రావడం వల్ల తమ బ్రతుకులు అధోగతి పాలు అవుతాయని డ్రైవర్లు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారన్నారు. ఇప్పటికే కార్మికుల కొరతతో కొట్టు మిట్టాడుతున్న రవాణా రంగం లో పనిచేయడానికి ప్రస్తుతం కొనసాగుతున్న డ్రైవర్లతో పాటు కొత్తగా ఎవరూ ముందుకు రారని దీనివల్ల తీవ్రంగా కార్మికుల కొరత ఏర్పడి రవాణా రంగం కుప్పకూలడం ఖాయమన్నారు. అదే జరిగితే ఈ రంగంపై ప్రత్యక్షంగా ఆధారపడిన డ్రైవర్లతో పాటు పరోక్షంగా ఆధారపడిన మెకానిక్ లు, ఎలక్ట్రిషన్స్,కట్టల పనిచేసే వారు,బాడీ బిల్డర్స్,పెయింటర్స్,వెల్డర్స్,పంచర్ షాపులు తదితర అనేక రకాల కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతాయని



ఆందోళన వ్యక్తం చేశారు. కావున రవాణా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని పోరాటానికి కలిసి రావాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివరంగస్వామి, నారాయణ,రాము,మల్లి,మెకానిక్ యూనియన్ నాయకులు ఎస్.కే.హుస్సేన్,లింగం,సుభాన్ఇమాముల్,పరశురాం,గౌస్,నాయుడు,లక్ష్మణ్,శివ,అక్బర్,భరత్,వెంకటేశ్వర్లు,ఇస్మాయిల్,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాలపై నిర్ణయం తీసుకుంటాం

### జిలా కలెకర్ డా.కె. శ్రీనివాసులు





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 14–రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఓటర్ల జాబితా, స్ట్రాంగ్ రూముల నిర్వహణ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.×ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి శివరామిరెడ్డి, బిజెపి పార్టీ తరఫున అభిరుచి మధు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలపై రాజకీయ పార్టీలు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ఆర్జిఎం కాలేజ్ ఓట్ల లెక్కింపు కేంద్ర నిర్వహణకు ఆక్షేపించడంతో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలలో ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అనుకూలంగా ఉన్నాయని... వీటిపై కూడా ఆక్షేపణలు ఎదురైతే కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్ల జాబితాలో ఫారం 6,8 ద్వారా కొత్తగా నమోదు, సవరణలు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే జాబితాలో తొలిగింపు కు సంబంధించి నివేదికలు కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఏపీజేఏసీ...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– ఫిబ్రవరి 14 ఏపీజేఏసీ పిలుపు మేరకు బుధవారం డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విరామ సమయంలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపినట్లు ఏపీజేఏసీ నాయకులు వెంకట సుబ్బారెడ్డి, వెంకట రమణ, లక్ష్మయ్య, బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు,ఉపాధ్యాయుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ, ఇవ్వవలసిన డిఏ అరియర్స్, పిఆర్సీ బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్సీ లో 30% మధ్యంతర భృతి చెల్లించాలని సిపిఎస్ రద్దు చేయాలని పిఎఫ్, ఏపిజిఎల్ఐ సరెండర్ లీవ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, రవిశేఖర్, వెంకట లక్ష్మి, రాధ, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్,ఎస్తేరమ్మ,భూకాంత రెడ్డి, మద్దిలేటి, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, మునిరాజు, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల లో గౌతమ్ రెడ్డి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 14 డోన్ మండలం, గుమ్మకొండ గ్రామంలో బోయ శివయ్య చిన్న సుగాలి కుమారుని వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి మరియు టిడిపి నాయకులు.

## పలు వివాహ వేడుకలలో సుబ్బారెడ్డి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 14 డోన్ పట్టణలో శ్రీ దత్తసాయి ఫంక్షన్ హాల్ నందు గిరి బాబు కుమారుడు వివాహ ము నకు, కొత్త బుగ్గ నందు ధర్మవరం గ్రామానికి చెందిన రంగనాయకులు కుమార్తె అదే గ్రామానికి చెందిన రాముడు కుమారుని వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

## సీట్ల సర్దుబాటుపై కొలిక్కిరాని చర్చలు

విజయవాడ, ఫిబ్రవరి 14, ఏపీలో వైసీపీని ఓడించేందుదుకు ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీలనివ్వకూడదనే నిర్ణయం టీడీపీకి భారంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీల బలాబలాలతో సంబంధం లేకుండా గణనీయమైన స్థాయిలో సీట్ల కోసం బీజేపీ పట్టుబడుతుండటం టీడీపీకి మింగుడు పడటం లేదని చెబుతున్నారు. అమిత్‌షాతో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చర్చలు జరిపి నాలుగు రోజులైనా ఎన్నికల పొత్తులపై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరోవైపు చంద్రబాబుతో సంప్రదింపుల కోసం పవన్ కళ్యాణ్ కూడా విజయవాడ చేరుకున్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన ముగిసిన వెంటనే పవన్ కళ్యాణ ఢిల్లీ వెళతారని ప్రచారం జరిగింది. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లకుండా విజయవాడ వచ్చారు. అటు చంద్రబాబు కూడా నాలుగు రోజులుగా విజయవాడ తిరిగి రాలేదు. దీంతో పార్టీ వర్గాల్లో కూడా ఏమి జరుగుతుందో తెలియక గందర గోళానికి గురవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్నికల పొత్తుపై స్పష్టమైన ప్రకటన బీజేపీ, టీడీపీలు ఇంత వరకు చేయలేదు. బీజేపీతో జనసేనకు పొత్తు ఉన్నా టీడీపీతో ఆ పార్టీ జట్టు కట్టింది. సీట్ల సర్దుబాటుపై కూడా ప్రాథమిక అవగాహన కుదిరింది. మరోవైపు బీజేపీని కూడా తమతో కలుపుకుపోవాలని పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. వైసీపీని ఓడించడానికి బీజేపీ ఓటు బ్యాంకు కూడా పనికొస్తుందని పవన్ భావిస్తున్నారు.

# ఆ ముగ్గురికి అగ్నీ పరీక్షే

విజయవాడ, ఫిబ్రవరి 14, ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాది జరగబోయే ఎన్నికలు ముగ్గురు నేతల రాజకీయ జీవితాలకు కీలకంగా మారనున్నాయి. ఒక ఎన్నిక – ముగ్గురి రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పబోతుంది. ఈ ఎన్నికల్లో కాస్త అటూ ఇటూ అయితే.. ఈ ముగ్గురు రాజకీయంగా ఫేడ్ అవుట్ కాక తప్పదు. వీళ్లను క్యాడర్ తో పాటు నేతలు కూడా ఇక నమ్మే పరిస్థితి ఉండదు. అందుకే ఈ ఎన్నిక గెలుపోటములు ఈ ముగ్గురు రాజకీయ భవిష్యత్ ను నిర్ణయించనున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఈ ఎన్నికలో గెలవడం కోసం.. లేదా తమ బలం ఇంత అని చెప్పుకోవడం కోసం ఈ ముగ్గురూ ప్రయత్నిస్తున్నారు. వాళ్లే జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ నేత నారా లోకేష్, కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. వేరే అనుమానాలకు కూడా అవకాశం లేదు. చంద్రబాబు సీనియర్ మోస్ట్ నాయకుడు. ఆయనకు గెలుపోటములతో సంబంధం లేదు. ఆయన పార్టీ ఈ ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ఆయనకంటూ వ్యక్తిగతంగా జరిగే నష్టం పెద్దగా ఉండదు. ఇప్పటికే ఏడు పదులు దాటిన చంద్రబాబు ఇదే చివరి ఎన్నికలు అని చెబుతున్నప్పటికీ ఫలితాలు ఎలా వచ్చినా ఆయనకు వచ్చిన ఇబ్బందులేమీ ఉండవు. ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒకసారి అధికారాన్ని రుచి చూశారు. అలా ఇలా కాదు. ఏకంగా 151 స్థానాలను సాధించి తిరుగులేని నేతగా ఆవిర్భవించారు. ఆయన కూడా ఈఎన్నికల్లో గెలిచినా ఓడినా రాజకీయంగా పెద్ద నష్టమేమీ ఉండదు. యువకుడే కావడంతో మరొకసారి పార్టీ గెలుస్తుందన్న నమ్మకం ఆయన పార్టీలోని నేతలకు, క్యాడర్ కు ఉంటుంది. అందుకే ఈ ఇద్దరు నేతలకు గెలుపోటములతో సంబంధం లేకుండా ఎన్నికలకు వెళ్లొచ్చు. పవన్ కల్యాణ్ : పార్టీ పెట్టి పదేళ్లవుతుంది. ఇప్పటికి రెండు ఎన్నికల్లో పోటీ చేసినట్లవుతుంది. రెండుసార్లు కూటములతోనే ఆయన బరిలోకి దిగినట్లు. 2014లో ఆయన పోటీ చేయకుండా టీడీపీ కూటమికి మద్దతివ్వడంతో అది గెలిచిందని ఆయన భావిస్తుంటారు. అది భ్రమ లేదా? నిజమా?అన్నది ఇప్పుడు తేలనుంది. 2019 ఎన్నికల్లో ఆయన బీఎస్పీ, కమ్యునిస్టులతో కలసి పోటీ చేసినా ఒక్క సీటును మాత్రమే గెలుచుకున్నారు. ఆయన పోటీ చేసిన రెండు చోట్ల ఓటమి పాలయ్యారు. దీంతో రెండోసారి 2024లో టీడీపీతో కలసి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. ఇప్పుడు అధికారంలోకి వస్తే ఓకే. కానీ అది జరగకుంటే మాత్రం ప్యాకప్ అని అనాల్సిందే. ఎందుకంటే పవన్ ను అభిమానులు, సొంత సామాజికవర్గమూ నమ్మడం లేదనే అనుకోవాల్సి ఉంటుంది. అందుకే పవన్ కు ఈ ఎన్నిక కీలకం అని స్పష్టంగా చెప్పొచ్చులోకేశ్2014కు ముందు ఆయన పార్టీ బ్యాక్ ఆఫీస్ లో పనిచేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాలేదు. 2014లో పోటీ చేయకుండానే మంత్రి అయ్యారు. ఎమ్మెల్సీగా మారి మంత్రి అయిన లోకేష్ 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో ఆయన ఈసారి ఎమ్మెల్యేగా గెలవడమే కాదు నాయకత్వానికి కూడా ఈ ఎన్నిక పరీక్ష. ఎందుకంటే ఆయన యువగళం పేరుతో ఏడాదకిపైగా పాదయాత్ర చేశారు. గతంలో పాదయాత్రలు చేసిన వైఎస్సార్, చంద్రబాబు, జగన్ లు తమ పార్టీలను అధికారంలోకి తీసుకువస్తే ఈయన పాదయాత్ర అధికారంలోకి తేలేకపోయిందన్న అపవాదును ఎదుర్కొనాల్సి ఉంటుంది. టీడీపీ భావినేత లోకేష్ కు ఈ ఎన్నికలు కీలకం. ఒకవేళ అధికారంలోకి రాకపోతే లోకేష్ ను నాయకులు నమ్మే పరిస్థితి ఉండదు. గెలిస్తే మాత్రం తన పాదయాత్ర గెలిపించిందని చెప్పుకునే వీలుంటుంది.

వైఎస్ షర్మిల : వైఎస్ షర్మిల ఇప్పటికే తెలంగాణలో విఫలమయిన నాయకురాలుగా ముద్రపడ్డారు. వైఎస్సార్టీపీ పార్టీ పెట్టి దానిని కాంగ్రెస్ లో విలీనం చేశారు. గతంలో పాదయాత్ర చేసి, తన సోదరుడు జగన్ కు మద్దతుగా ప్రచారం చేసి వైసీపీని గెలిపించానని చెప్పుకునే షర్మిలకు ఈ ఎన్నిక కీలకం. ఎందుకంటే ఆమె కాంగ్రెస్ చీఫ్ గా బాధ్యతలను చేపట్టి ఊరూరా తిరుగుతున్నారు. ఏపీలో జగన్ ప్రభుత్వాన్ని దించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అయితే కనీసం జగన్ ను ఓడించగలిగినా ఆమె సక్సెస్ అయినట్లే. లేకపోతే మాత్రం ఆయన ఇక తెలంగాణలో మాదిరి ఏపీలో కూడా చాప చుట్టేయక తప్పనిపరిస్థితులు నెలకొంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఈ ఎన్నికల్లో గెలుపోటములు ఈ ముగ్గరి నేతలకు రాజకీయ భవిష్యత్ ను నిర్దేశిస్తాయి.

# ప్రొద్దుటూరులో టఫ్ ఫైట్ తప్పదా

కడప, ఫిబ్రవరి 14,పసిడిపురిగా ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరు టికెట్ రేసు ఉత్కంఠ భరితంగా మారింది. నాలుగు స్తంభాలాటలా నలుగురు నేతలు టిక్కెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తుండడంతో ఎవరికి పసుపు జెండా దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. నెల రోజులు లోపే ఎన్నికల నోటిఫికేషన్ రానున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ జిల్లాలో ఒకటి రెండు చోట్ల మినహా పార్టీ టికెట్లపై క్లారిటీ ఇవ్వకపోవడంతో ఆశావహుల్లో అయోమయ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి నియోజకవర్గాల్లో ప్రొద్దుటూరు అసెంబ్లీ టికెట్ వ్యవహారం ఉత్కంఠ గా మారడమే కాదు, అధిష్టానానికి తలనొప్పిగా, ఎన్నికల వేళ అసంతృప్తులకు దారి తీసేలా మారింది.ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీలో టికెట్ రేసులో ఉన్న నలుగురిలో ఎవరు నెగ్గుతారు, ఎవరు తగ్గుతారు అన్న చర్చ బెట్టింగ్‌లదాకా సాగుతోంది. అసెంబ్లీ నియోజకవర్గ నుంచి టిక్కెట్ ఆశిస్తున్న వారిలో సీనియర్ నాయకుడు ,మాజీ శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి, మరో మాజీ శాసనసభ్యులు మల్లెల లింగారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ సోదరుడు సీఎం సురేష్ లు ఉన్నారు. వీరిలో ఇన్చార్జిగా ఉన్న ప్రవీణ్ కుమార్ రెడ్డి టికెట్ తనకే అన్న ధీమాతో ఉన్నారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి అండదండలు బాగా ఉన్నాయని చెప్పవచ్చు.నంద్యాల వరద రాజుల రెడ్డి టికెట్ తనకే వస్తుందన్న నమ్మకంతో పార్టీ కార్యక్రమాలు చేపడుతూ, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని, అధికార పార్టీని ఎండగడుతూ టికెట్ రేసులో తన ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. మరో మాజీ ఎమ్మెల్యే, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి టికెట్ తనకే కావాలని గట్టిగా పట్టుబడుతున్నారు. ఇప్పటివరకు అధిష్టానం టికెట్ ఎవరికి ఇస్తామని చెప్పలేదని, టికెట్ తనకే కేటాయించాలని గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. వీరే కాకుండా పొద్దుటూరులో కొన్ని నెలలుగా ఉచిత అన్నదానం చేస్తూ వస్తున్న సీఎం సురేష్ నాయుడు టికెట్ ఆశావహుల్లో ఉన్నారు. ఈ నలుగురు ప్రొద్దుటూరు టికెట్ కోసం కోసం చేస్తున్న ప్రయత్నాలు ప్రొద్దుటూరు దేశం రాజకీయలను వేడెక్కిస్తున్నాయి.తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు టికెట్ కోసం ఎవధీమాలో వారు ఉన్నా, అధిష్టానం సర్వేలే ప్రమాణికంగా అభ్యర్థిని ఖరారు చేస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అయితే ఒకరిద్దరు నేతలు తమకున్న గాడ్ ఫాదర్ ల ద్వారా టిక్కెట్టు దక్కుతుందనే ధీమాతో ఉన్నట్లు తెలిసింది. అయితే జరగబోయే ఎన్నికల తెలుగుదేశం పార్టీకి అత్యంత క్లిష్టతరంగా మారిన నేపథ్యంలో గాడ్ ఫాదర్లు, సిఫార్సులకు టికెట్ కేటాయిస్తే మొదటికే మోసం వస్తుందన్న అభిప్రాయాలు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఉండగా, ఇటీవల టికెట్ పై ధీమాతో ఉన్న ఒక నాయకుడు, ఆయనకు అనుకూలంగా ఉండే మరో నేతతో కలిసి పార్టీ అధినేత చంద్రబాబు వద్దకు తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే అక్కడ కూడా చంద్రబాబు నాయుడు టికెట్‌పై సర్వేలు ఉంటాయని, ఇప్పుడు ప్రతి సీటు పార్టీకి ప్రాణ ప్రతిష్ట లాంటిదని చెప్పినట్లు సమాచారం. టిక్కెట్ ఆశిస్తున్న మరో నాయకుడుకు చెందిన వారు చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అమర్నాథరెడ్డిని కలిసి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో అధిష్టానం ఎవరికి టిక్కెట్ కేటాయిస్తున్నది అన్నదానిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి.ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆశావహుల్లో ఏ ఒక్కరికి టికెట్ లభించిన మిగతా వారి పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఒకరిద్దరి మధ్య అంతంతమాత్రంగా సంబంధాలు కొనసాగినా నలుగురి మధ్య సఖ్యత కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో టికెట్ ఖరారు చేసిన అభ్యర్థితో మిగతా ముగ్గరిలో ఎవరు సర్దుకుపోతారు. ఎవరు సమస్యగా మారుతారు అన్నది పార్టీకి తలభారమే అవుతుంది.

# వైసీపీ నేతలకు రీ–సర్వే టెన్షన్



విశాఖపట్టణం, ఫిబ్రవరి14, ఉత్తరాంధ్ర వైసీపీ నేతలకు రీ–సర్వే టెన్షన్ పట్టుకుందా ? అభ్యర్థిత్వం ఖరారైన నేతలు...ఆయా నియోజకవర్గాల్లో ప్రచారం షురూ చేశారు. భారీగా ఖర్చు చేస్తున్న నేతలకు...వైసీపీ షాకిచ్చింది. ఆయా నియోజకవర్గాల్లో మళ్లీ రీ సర్వే చేయిస్తున్నట్లు బాంబు పేల్చింది. విశాఖ జిల్లాలోని నేతల పరిస్థితి కక్కలేక... మింగలేక అన్నట్లు తయారైంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ అభ్యర్థుల ఎంపిక చేస్తున్నారు. స్థానిక సమీకరణాలు, కుల సమీకరణాలు ఆధారంగా విస్తృతమైన వడపోత పోసింది. ఆ తర్వాత సమన్వయకర్తలు మార్పులు చేసింది. విశాఖ జిల్లాలో అనూహ్యమైన నిర్ణయాలను అమలు చేసింది. సర్వేలు ఆధారంగా కొత్త నాయకత్వం ఎంపిక చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదనే అభిప్రాయం వ్యక్తమైంది. దీంతో రీ సర్వేలు జరుగుతుండటంతో చివర వరకు రేసులో మిగిలేది ఎవరన్న దానిపై చర్చ జరుగుతోంది. విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబును ఓడించాలన్న లక్ష్యంతో ఉంది. 2019లో యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయ నిర్మలను బరిలోకి దించింది. జనసేన ప్రభావంతో వైసీపీ ఓట్లు చీలిపోవడంతో వెలగపూడి 25వేల ఓట్లతో గెలుపొందారు. వైసీపీ, జనసేన అభ్యర్థులు యాదవ సామాజిక వర్గానికే చెందిన వారు కావడంతో విజయ నిర్మల ఓటమి పాలయిందని వైసీపీ లెక్కలు వేసుకుంది. ఆమెకు సీటు గ్యారెంటీ అన్న సమయంలో సిట్టింగ్ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఎంట్రీ ఇచ్చారు.కమ్మ సామాజిక వర్గానికి చెందిన వెలగపూడిని ఎదుర్కోవాలంటే... అదే కులం అభ్యర్థి అయితే కరెక్ట్ అనే అంచనాలు ఉన్నాయి. దీంతో ఎంవీవీ సత్యనారాయణను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని వైసీపీ అదేశించింది. గెలిచి తీరాలనే లక్ష్యంతో...పండుగలు, వేడుకల్లో కులాలు, మతాల వారీగా ప్రజలు, కేడర్ అవసరాలకు భారీగా డబ్బు కుమ్మరిస్తున్నారు. ఇంత చేసినా తూర్పులో ఎంవీవీకి ఆశించిన స్థాయిలో మైలేజ్ రావడం లేదనే చర్చ జరుగుతోంది. అరకులోయలో ఎంపీ మాధవి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది వైసీపీ అధిష్ఠానం. స్థానిక వ్యతిరేకత కారణంగా పునరాలోచనలో పడింది. ఎంపీ మాధవి స్థానంలో నూతన సమన్వయకర్తగా రేగం మత్స్యలింగంకు బాధ్యతలు అప్పగించింది. ఈ మార్పులు తర్వాత మరికొన్ని నియోజకవర్గాలలో రీ సర్వే చేయిస్తోంది. కేప్రజాదరణతో పాటు నాయకత్వం అంగ, అర్థబలం ఆధారంగా మరోసారి మార్పులు సాధ్యం అనే దిశగా చర్చ జరుగుతోంది. అటు భీమిలిలో విజయ నిర్మల కుటుంబంపై అధినాయకత్వానికి పాజిటివిటీ ఉండటంతో....యాదవులకు అవకాశం ఇవ్వాలనే పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే ఈక్వేషన్ ను అధిష్ఠానం వర్కవుట్ చేస్తే ఎంటన్న చర్చ జోరుగా జరుగుతోంది.మేయర్ గొలగాని హరి వెంకట కుమారి... అసెంబ్లీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రీ–సర్వే ప్రభావం ఇక్కడ మార్పులను ప్రభావితం చేస్తుందా...? లేక ఎంవీవీ సత్యనారాయణ సమర్థత వైపే మొగ్గు చూపుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. గాజువాక లో సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డిని ఫస్ట్ లిస్టులోనే వైసీపీ మార్చేసింది. కార్పొరేటర్ ఉరుకూటి చందును నియమించి షాక్ ఇచ్చింది. ఈ మార్పులు ముందుగా ఎమ్మెల్యేకు చెప్పే చేశామని పార్టీ పెద్దలు చెప్పినప్పటికీ కేడర్ అంగీకరించడం లేదు. గాజువాక,తూర్పు సీట్లలో రీ సర్వేలు ఎవరిని ప్రభావితం చేస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

## తెరపైకి రాజధాని అంశం

విజయవాడ, ఫిబ్రవరి 14, ఏపీ రాజకీయాలు ప్రస్తుతం 'రాజధాని' చుట్టూ తిరుగుతున్నాయి. జగన్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాజాధాని అమరావతి తీసేసి మార్చుతామని చెప్పుకొస్తున్న విషయం తెలిసిందే. ఏపీకి మూడు రాజధానులు ఉండాలనే ప్రతిపాదనలు గతంలో సీఎం జగన్ తెచ్చారు. దీనికి ప్రతిపక్షాలు మాత్రం ఒప్పుకోలేదు. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గతంలో ప్రతిపాదించిన అమరావతి మాత్రమే ఏపీకి రాజధాని ఉండాలని పట్టుబట్టారు. దీంతో ఈ వ్యవహారం సుప్రీం కోర్టు వరకు వెళ్ళింది. ఇటీవల సుప్రీం కోర్టులో ఏపీ రాజధాని కేసు విచారణ జరిగింది. రాజధాని కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది. ఈ క్రమంలోనే ఎప్రిల్‌కు సుప్రీం కోర్టు విచారణ వాయిదా వేసింది. ఈ లోగా అన్ని పక్షాలు తమ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.తాజాగా సార్వత్రిక ఎన్నికలు జరగబోయే ముందు ఏపీ రాజధాని ఇష్యూ మరోసారి తెరపైకి వచ్చింది. ఒకవైపు వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్, జనసేన పార్టీలు ప్రచారం స్పీడ్ పెంచాయి. అయితే ఒక్కసారిగా రాజధాని అంశం చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏపీ అభివృద్ధి కోసమే మూడు రాజధానులు అని చెప్పారు. దీనికి అందరూ వైసీపీ నేతలు గతంలో మూడు రాజధానులకు ఏకీభవించారు.తాజాగా వైసీపీ నాయకుల మాటల్లో తేడా కన్పిస్తుందని, అయితే పరిస్థితిని బట్టి వైసీపీ నాయకులు రాజధాని విషయంలో మాట్లాడుతారని పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అని.. ఆ తర్వాతే మూడు రాజధానులని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. రాజధాని ఏమైనా అన్నం పెడుతుందా..? అని బియ్యపు మధు సుధన్ రెడ్డి వెటకారంగా మాట్లాడారు. హైదరాబాద్ తెలంగాణ, ఏపీకి ఉమ్మడి రాజధానిగా కొనసాగాలని వైవీ సుబ్బారెడ్డి అంటున్నారు. ఏపీకి ఉమ్మడి రాజధాని మంచిందేనని మంత్రి పెద్దిరెడ్డి తాజాగా వ్యాఖ్యలు చేశారు. దీంతో వైసీపీ నాయకుల వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సార్వత్రిక ఎన్నికల వేళ వీరి వ్యాఖ్యల వెనుక మర్మమేమిటి? చర్చ జరుగుతోంది. ఎన్నికల్లో వైసీపీ గెలిచేందుకు ఈ అంశం తెరపైకి తెచ్చిందని టాక్ నడుస్తోంది. ఎన్నికల ముందు ఈ అంశం తెరపైకి రావడం వైసీపీకి లాభమా? లేక టీడీపీ, జనసేన పార్టీలకు లాభమా? వేచి చూడాలి.

## ఉత్తరాంధ్రపైనే మూడు పార్టీల దృష్టి

విశాఖపట్టణం,ఫిబ్రవరి 14, ఐదు రోజుల క్రితం జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు ఉమ్మడి విశాఖ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పర్యటన ప్రారంభించి అధికార పార్టీ శాసనసభ్యులను టార్గెట్ చేశారు. నియోజకవర్గాల వారీగా సమస్యలను ఏకరువు పెట్టారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల వారీగా ఆయన సమీక్ష సమావేశాలు పెట్టి అధికారి పార్టీ అవినీతి, అక్రమాలు, పెండింగ్ ప్రాజెక్టులపై విమర్శలు గుప్పించారు. ఆయన పర్యటన సాగుతుండగానే పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తుని, నర్సీపట్నం, చింతపల్లి నియోజక వర్గాల్లో సభలు నిర్వహించి అధికార పార్టీని, పార్టీ అధినేత అయిన తన అన్నను ఒక రేంజ్‌లో ఆడుకొన్నారు. తునిలో అయితే అక్కడి శాసనసభ్యుడి పేరు తాడిశెట్టి రాజా కాదని, 'అనుభవించు రాజా' అని ర్యాగింగ్ చేశారు. మందు, ముక్క, జూదం లేకపోతే ఆయనకు పూట గడవదని, చేయని అవినీతి లేదని ఘాటుగా విమర్శించారు. నర్సీపట్నం, చింతపల్లి నియోజకవర్గాలలో భారీగా జరిగిన షర్మిల సభల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థులు అక్కడ గెలవక పోయినా వైఎస్సార్ కాంగ్రెస్ విజయావకాశాలను గండి కొట్టడం ఖాయమని తేలిపోయింది.ఇక వీరిద్దరి పర్యటనలు పూర్తి కాగానే శంఖారావం అంటూ తెలుగుదేశం యువ నేత నారా లోకేశ్ ఇచ్ఛాపురం నుంచి యాత్ర ప్రారంభించి రోజుకు మూడు నియోజక వర్గాలలో అధికార పార్టీ దుమ్ము దులుపుతున్నారు. 'యువగళం' పాదయాత్రలో కవర్ చేయని నియోజక వర్గాల కోసం ఆయన 'శంఖారావం' ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లాలో అధికార పార్టీకి కాస్త అనుకూలమనే ప్రచారం జరిగిన పలాస, నరసన్నపేటలలో లోకేశ్‌కు లభించిన ప్రజాదరణ చూసిన తర్వాత అధికార వైఎస్సార్ కాంగ్రెస్ నేతలే కలవరపడుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో లోకేష్ నిర్వహిస్తున్న సభలకు వేల సంఖ్యలో జనం తరలి రావడం, ప్రసంగాలు కూడా స్థానిక శాసనసభ్యుల అవినీతి, అక్రమాలపైనే ఉండడం తెలుగుదేశం శిబిరంలో ఉత్సాహాన్ని నింపుతుంది. ప్రతి నియోజక వర్గంలోనూ ఆ నియోజక వర్గ జనసేన ఇన్‌చార్జిని ఆ వేదిక మీదకు పిలవడంతో పాటు ఆయనతో మాట్లాడించడం ద్వారా లోకేష్ జనసైనికులు దూరం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.లోకేష్, షర్మిల, నాగబాబుల సభలకు మంచి స్పందన రావడం.. మరోపక్క అధికార పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు స్పందన లేకపోవడం కూడా వైఎస్సార్ కాంగ్రెస్ నేతలను కలవరపరుస్తోంది. ప్రతిపక్షాలు ఆరోపణలు, విమర్శలతో చెలరేగిపోతుంటే అధికార పార్టీ నేతలు 'యాత్ర–2' సినిమా టికెట్ల పంపిణీ, 'ఆడుదాం ఆంధ్రా' ఏర్పాట్లు, జనసమీకరణతో కాలక్షేపం చేస్తున్నారు. వీటన్నింటికీ మించి అధికార పార్టీకి చెందిన మెజారిటీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు తమకు టికెట్ వస్తుందో రాదో అన్న సంశయంతో ధైర్యంగా కార్యక్రమాలను నిర్వహించడం, ప్రతిపక్షాలపై విరుచుకుపడడం వంటి పనులు చేయలేకపోతున్నారు. ఇక్కడ టికెట్ రాక పోతే మరో పార్టీ వైపు చూడాలనే ఆలోచన వారిని కట్టి పడేస్తోంది.

## పల్నాడు వైసీపీలో ఫైట్...

గుంటూరు, ఫిబ్రవరి 14,పల్నాడులో వైసీపీ నేతల మధ్య రాజకీయ చిచ్చు రేగింది. నర్సరావుపేట నుంచి ఎంపీగా పోటీ చేయనున్న అనిల్ కుమార్ యాదవ్ .. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తిపై విమర్శలు చేశారు. దీనిపై జంగా కృష్ణమూర్తి స్పం?దంచారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ మాటలు తగ్గించాలని జంగా కృష్ణమూర్తి హెచ్చరించారు. సంపాదన కోసం పదవులు కోసం అర్రులు చాచే మనస్తత్వం తనది కాదన్నారు. అధికారం ఉన్నప్పుడు విర్రవీగే, భజనలు చేసే మనస్తత్వం తనకు లేదని తెలిపారు. అనిల్ తో ఎవరు మాట్లాడిస్తున్నారో తనకు తెలుసని చెప్పారు. 2014లో తనను ఎవరు ఓడించారో కూడా తెలుసని పేర్కొన్నారు. ఆ విషయాలు తెలియక అనిల్ అజ్ఞానంతో మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. తనకు ఎమ్మెల్సీ పదవి ఉంది.. శాసన మండలిలో ప్రభుత్వ విప్ పదవి ఉందని చెప్పారు. ఐనా తాను నిజాలే మాట్లాడుతానని.. జరుగుతున్న వాస్తవాలు ప్రజలకు చెప్పే తత్వం తనదని అన్నారు. బీసీలకు పదవి ఇవ్వలేదని తాను అనలేదు.. ఆ పదవులకు పవర్ లేదని చెప్తున్నానని పేర్కొన్నారు. బీసీ ప్రతినిధులకు వైసీపీలో గౌరవం లేదని ఆయన ఆరోపించారు. 1985 నుండి తాను రాజకీయాల్లో ఉన్నానని.. అనిల్ కుమార్ 2009లో రాజకీయాలు ప్రారంభించావని.. అది గుర్తు పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. అంతకుముందు.. అనిల్ కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాగా నమ్మినవారిలో కొందరు ఆయననే మోసం చేశారని, అలాంటి నాయకుల్లో జంగా కూడా ఉన్నారని ఆరోపించారు. ఫేక్ నాయకులే పార్టీలను మారతారంటూ మండిపడ్డారు.

## వివాహానికి హాజరైన శ్రీమతి బుట్ట రేణుక..



విభారె న్యూస్ ఫిబ్రవరి 14 ఎమ్మిగనూరు. ఎమ్మిగనూరు పెద్ద మర్రివీడి గ్రామంలో అగ్రహారం రంగన్న మనవడు వివాహానికి హజరైన ఎమ్మిగనూరు సమన్వయకర్త, నాయకురాలు శ్రీమతి బుట్టా రేణుక,బుట్టా నీలకంఠప్ప, వారు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమం లో మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానము నకు భక్తుల విరాళం...



విభారె న్యూస్ ఫిబ్రవరి 14 కౌతాళం..శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానమునకు జె.వీరేశ్ బల్లపూర్ కంప్లి వాస్తవ్యులు (3వెండి గట్లు) 1 కేజి 270గ్రాములు వెండి విరాళంగా ఇచ్చియున్నారు,వీరికి దేవస్థానం వారు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేసియున్నారు.

## బుట్ట రేణుక,బుట్ట శివ నీలకంటప్ప లను కలిసిన పలువురు నేతలు..



విభారె న్యూస్ ఫిబ్రవరి 14 ఎమ్మిగనూరు... ఎమ్మిగనూరు నియోజవర్గ ఇన్చార్జి బుట్టా రేణుకని, బుట్టా శివ నీలకంఠప్ప ని మర్యాద పూర్వకంగా కలిసిన సి బి జానకి రామిరెడ్డి,దైవందిన్ని సర్వేశ్వర్ రెడ్డి ,సోమల గూడూరు వైసీపీ నాయకులు ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ సంజీవయ్య జయంతి ని ఘనంగా నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 14-నంద్యాల పట్టణంలో బుధవారం సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇ. చెన్నయ్య కె. ప్రభాకర్ లు . నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కె. ప్రసాద్ నాయకులు భాస్కర్ నాగరాముడు సుబ్బరాయుడు సోమన్న సుభాష్ సాంబశివుడు పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి తొలి దళిత ముఖ్యమంత్రి సంయుక్త మద్రాస్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలో అనేకమార్లు మంత్రి పదవులను నిర్వహించారు. రెండుసార్లు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొనసాగడం జరిగిందని అటువంటి మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు

# ఏ పి జె ఏ సి పిలుపు మేరకు నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరైన వసంత నగర్ పాఠశాలల సిబ్బంది



విభారె న్యూస్ ఫిబ్రవరి 14 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..ఏ పి జె ఏ సి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు వసంత నగర్ పాఠశాల సిబ్బంది ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏ పి జె ఏ సి రాష్ట్ర ఎక్జిక్యూటివ్ కమిటి సభ్యుడు కె ప్రకాష్ రావు నాయకత్వం లో నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరు అయ్యారు. మధ్యాహ్న భోజన విరామ సమయం లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల కు చెల్లించ వలసిన బకాయిల విషయం లో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా ఉంది. గతం లో ఎన్నడూ లేని విధంగా కొన్నేళ్లుగా సరెండర్ లీవ్ బిల్లులు,పి ఎఫ్ బిల్లులు,మెడికల్ బిల్లులు ఒకటేమిటి అన్ని బిల్లులు చెల్లించటం మానేసి రెండు సంవత్సరాల కాలం కావస్తుంది. సమావేశం లు ఏర్పాటు చేసి మంత్రుల కమిటీ బిల్లులు చెల్లింపు ల పై వాయిదా పై వాయిదాలు వేస్తూ వస్తున్నారు. జీతాలు చెల్లింపు కూడా అస్తవ్యస్తంగా ఉంది. ఉద్యోగులను ప్రభుత్వం చిన్న చూపు చూడటానికి కారణం ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల మధ్య ఉన్న అనైక్యత ముఖ్య కారణం. ఇప్పటికీ అయినా ఉద్యోగులు, టీచర్లు ఐక్యమత్యంగా ఏ పి జె ఏ సి పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన వలసిన అవసరం ఉంది అన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు కూడా ప్రజల్లో ఒక భాగం అని పాలకులు మరచి పోయారు, ఉద్యోగులు తమకు రావలసిన ఆర్థిక బకాయిలు పెద్ద మొత్తం లో అపి వుంచిన ప్రభుత్వ కార్యక్రమాలు అన్నింటి లో పాల్గొని అన్ని కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించటం లో యేనలేని కృషి చేస్తున్నారు అనే విషయం ప్రభుత్వ పాలకులు మరియు ప్రజలు గుర్తించవలసిన అవసరం వుంది. ఈ కార్యమానికి గొందివర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి , పద్మావతి, రాజ్య లక్ష్మి,ప్రసాద్, మస్తాన్ వలీ, వ్యాయామ ఉపాధ్యాయుడు పుల్లన్న, దత్తాత్రేయ, వెంకట రమణ గుప్త మొదలైన ఉపాధ్యాయులు పాల్గొని ప్రభుత్వ వైఖరికి తమ నిరసన తెలియ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు అన్ని వెంటనే చెల్లించాలి అని నినాదాలు చేశారు. ఏపి జె ఏ సి ఆందోళన కు సంపూర్ణ మద్దతు తెలియ చేసారు..

# జర్నలిస్టుల హౌసింగ్ సమస్యలపై ఏపీడబ్ల్యూజేఎఫ్ ధర్నా..

**- అక్రిడేషన్ తో దరఖాస్తు చేసిన ప్రతి జర్నలిస్ట్ కు స్థలాన్ని కేటాయించేలా చర్యలు.**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన.**



విభారె న్యూస్ ఫిబ్రవరి 14 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..జిల్లాలో జర్నలిస్ట్ హౌసింగ్ స్కిం కింద అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు 3 సెంట్ల ఇంటి స్థలాన్ని కచ్చితంగా కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన హామీ ఇచ్చారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ హౌసింగ్ స్కిం లో జర్నలిస్టుల భార్యల పేర్లపై ఇంటి పట్టా అందని,వంశపారంపర్యంగా సంక్రమించిన భూమి ఉందని,కార్లు ఉన్నాయని తదితర కారణాలతో జిల్లాలో 92 దరఖాస్తులు తిరస్కరణ చేయడం పై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర నాయకులు నజీర్ బాషా,బ్రహ్మయ్య అధ్యక్షత న ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర,జిల్లా నాయకులు ఎం. యు వినయ్ కుమార్ మాట్లాడుతూ దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్ని ఇవ్వాలని రకరకాల కారణాలు లేకుండా ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు లేవుట్ వేసి పట్టాల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. తిరస్కరణ అయిన 92 మంది జర్నలిస్టుల దరఖాస్తులు పరిశీలించి అందరికి పట్టాలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న పట్టాలు ఇవ్వలేదని ఈ ప్రభుత్వంలో అయిన జర్నలిస్టుల హౌసింగ్ కల నెరవేర్చాలని అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని రెవెన్యూ అధికారులను ఆదేశించాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న ధర్నా కార్యక్రమం దగ్గరకు సమాచార శాఖ డి.డి జయమ్మ సందర్శించి ఆమె మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్లు,అన్ని సమస్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించారని మీరు కోరిన విదంగా అక్రిడేషన్ కలిగి దరఖాస్తు చేసిన ప్రతీ ఒక్కరికి స్థలాన్ని అందించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన కు ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులువినతిని అందించారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ కార్లు,పొలాలు,కొనుక్కున్న స్థలాలు ఇలాంటివి ఉన్న అందరికి ఈ హౌసింగ్ స్కిం లో స్థలాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామని, జి.ఓ ప్రకారం అమలు జరుగుతుందని,మీ భాగస్వామ్యం తో అమౌంట్ కట్టి తీసుకునే పట్టా ఇది ,జర్నలిస్ట్ వృత్తి రీత్యా పొందిన స్థలం పొంది ఉంటే తప్ప ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్ని త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనిపై ఎలాంటి సమస్యలు ఉన్నా సమాచార శాఖ డి.డి ని కలిసి మీ సమస్యలు తెలిపిన పరిష్కరిస్తారని స్థలాన్ని కూడా రెండు మూడు రోజుల్లో పరిశీలించి పట్టాలు అందించేలా చర్యలు తీసుకుంటామని జిల్లాలో ఎమ్మార్వో లకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సుజాత, మధు,చెన్నయ్య,రమేష్, రవి,మస్తాన్, మధు, దామోదర్ సురేష్,మాలిక్ ,రాజు,లోకేష్,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు

**జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు**



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 14-ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలను జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు కొనియాడారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14వ తేదీన ఒక దళిత కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత పదవులు అలంకరించి దేశానికి ఎనలేని సేవ అందించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందించడంతో పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందారన్నారు. సమాజానికి, వెనుకబడిన వర్గాలకు ఎంతో సేవ చేశారని, ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలన్నారు. అంతకుముందు దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్ దామోదరం సంజీవయ్య గారి జీవిత చరిత్ర, దేశానికి అందించిన సేవలను విపులీకరించారు. దళిత నాయకులు జాన్సన్, మహేశ్వరి, గుర్రపు లక్ష్మి తదితరులు దామోదరం సంజీవయ్య సేవలను కొనియాడుతూ అంబేద్కర్ విగ్రహస్థాపనకు స్థలాన్ని కేటాయించాల్సిందిగా కలెక్టర్ ను కోరారు.

## ప్రజల మద్దతు మత పెద్ద ఆశీస్సులతో కర్నూలు ఎమ్మెల్యేగా గెలుస్తా :అబ్దుల్ సత్తార్



కర్నూలు ఫిబ్రవరి 14 విభారె న్యూస్ (జిల్లా ప్రతినిధి)...అల్లా దయతో కర్నూలు ప్రజల మద్దతు, మత పెద్దల ఆశీస్సులు ఉంటే తాను కర్నూలు ఎమ్మెల్యేగా గెలిచి తీరుతానని అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు , ఎమ్మెల్యే అభ్యర్థి గాజుల అబ్దుల్ సత్తార్ షేక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత పలువురు మత పెద్దలను కలిసి మద్దతు కోరుతున్న ఆయన ఇవాళ బండి మెట్టలోని సాహెబా ఫాతిమా అమ్మిజాన్ దర్గాలో పలువురు మత పెద్దలతో కలిసి ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. ముస్లింల సమస్యలు పరిష్కారానికై తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని,కర్నూల్ లో అధిక శాతం ఉన్న ముస్లింలందరూ ఈసారి తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. పాతికేళ్లుగా తాను కర్నూలు నగరంలో జర్నలిస్టుగా, విద్యార్థి ,మైనార్టీ నాయకుడిగా ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశానని , ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ సోదరులందరూ ఈసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించి కర్నూలు ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆయన ప్రజలను కోరారు. నగర ముస్లింల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా తాను పనిచేస్తానని మత పెద్దలు, ముస్లిం సోదరులందరూ తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని అబ్దుల్ సత్తార్ కోరారు. అమ్మిజాన్ దర్గా ముత్తవల్లిసయ్యద్ ఇక్బాల్, పీఠాధిపతులు హబీబుల్లా, సయ్యద్ షఫీ ఉల్లా ఖాద్రి తో పాటు మైనారిటీ నాయకులు మాలిక్, ఖలీల్ ,మహమ్మద్ భాష ,ప్రిన్స్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో భక్తుల వసతి గృహాలకు భూమి పూజ





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 14- మహానంది క్షేత్రంలో భక్తుల కోసం వసతి గృహాలకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి. ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి. తదితరులు భూమి పూజ నిర్వహించారు. ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం కొరకు కొరతను గుర్తించి 100 నిర్మించాలన్న ప్రతిపాదనను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి దేవదాయశాఖ కమిషనర్, ఇతర ఉన్నతాధికా రులతో మాట్లాడి రూ.10.50 కోట్లతో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయించారని ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మహానంది క్షేత్రంలో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు . మహానంది క్షేత్రంలో నూతనంగా నిర్మించనున్న 55 వసతి గృ హాల నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు .ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి. ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి. మాజీ ఛైర్మన్ కొమ్ము మహేష్ రెడ్డి. మహానంది దేవస్థానంకు నిత్యం కూరగాయల వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్. మాజీ దేవస్థాన కమిటీ సభ్యులు . వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. .

## రైలు ప్రమాదం లో మృతి చెందిన రవి

**కుటుంబ సభ్యుల పరామర్శించి న అభిరుచి మదు**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 14-. నంద్యాల రైల్వే స్టేషన్ లో గత రాత్రి రైలు ప్రమాదంలో నూనెపల్లెకు చెందినటువంటి ఐస్ ఫ్యాక్టర్ రవి మరణించారుఈ విషయం తెలిసిన వెంటనే భారతీయ జనతా పార్టీ నంద్యాలఅసెంబ్లీకన్వీనర్అభిరుచిమధు ఆ కుటుంబాన్ని ఓదార్చిధైర్యంచెప్పి అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**